
6లో.

ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -107 శుక్రవారం 4 జులై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -6 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ఫ్యూచర్ సిటీ దేశానికి ఫ్యూచర్

- అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం
- ప్రపంచ నగరాలతోనే తమ పోటీ ఉంటుంది
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ




## మలబార్ గోల్డ్ తయారీ యూనిట్ ప్రారంభంలో సిఎం రేవంత్

**రంగారెడ్డి,జులై3(జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహే శ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయ డం సంతోషంగా ఉందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నా మన్నారు. మహేశ్వరం లో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతు న్నామని పేర్కొన్నారు. ప్రభుత్వా లు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరి స్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై మిగతావి 2లో

## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

- రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టింపు వాణిజ్యం
- ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు...పార్లమెంటులో ప్రసంగం
- భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన
- ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు

**న్యూఢిల్లీ,జులై3(జర్నలిస్ట్ వార్త):** భరాత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ



డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. మిగతావి 2లో

## హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్

- ఎయిర్‌పోర్టులో ఖర్గేకు స్వాగతం పలికిన రేవంత్ తదితరులు



**హైదరాబాద్,జులై3(జర్నలిస్ట్ వార్త):** :తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు ఖర్గే చేరుకున్నారు. అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్ మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూని వర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖర్గేతో భేటీ కానున్నారు. శు క్రవారం నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో మిగతావి 2లో



## 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు

**హైదరాబాద్,జులై3(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రరావు శనివారం మిగతావి 2లో

## అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

- చికిత్స కోసం యశోదాలో చేరిక

## పదేళ్లపాటు బిసిలు యాదికి లేరా..?

- ఎమ్మెల్సీ కవితకు మహేశ్ గౌడ్ చురకలు



**హైదరాబాద్,జులై3(జర్నలిస్ట్ వార్త):** ఎమ్మెల్సి కవిత ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాసింది బిఆర్ఎస్ నేతగానా? జాగృతి నాయకురాలి గానా? అని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల కోసం కవిత ఉద్యమం ఎక్కడ చేసిందని అన్నారు. పదేళ్ల పాటు బిసిలు గుర్తుకు రాలేదా అంటూ కవితకు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బిసి బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శించారు. కవిత ఇప్పటిదాకా బిసిల కోసం ఒక్క మాట మాట్లాడిం దా? అని అన్నారు. రాజకీయ శూన్యంలో ఉన్న కవిత ఉనికి కోసమే మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. పదేండ్లు బిసిలకు మాజీ సిఎం కెసిఆర్ ఏం చేశారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల రిజర్వేషన్లు తగ్గించింది కెసిఆర్ కాదా? అని నిలదీశారు. కాంగ్రెస్ లో కోవర్టులున్నారన్న ఎమ్మెల్యే అనిరుధ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనిరుధ్ వ్యాఖ్యలపై మిగతావి 2లో

## బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

- ప్రధాని మోడీతో అఖిలపక్షం కోసం బిజెపి రావాలి
- రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ బిసి నేతలు ఒత్తిడి తేవాలి
- 17న రైల్ రోకోకు అన్ని పార్టీలు ముందుకు రావాలి
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్



**హైదరాబాద్,జులై3(జర్నలిస్ట్ వార్త):** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకుని వెళ్లాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా స్థానిక ఎన్నికలను నిర్వహించ రాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీలు లేదని విమర్శించారు. రైల్ రోకోకు మద్దతు కోరుతూ బిఆర్ఎస్ సహా అన్ని పార్టీలకు లేఖ రాస్తామని చెప్పారు. గోదావరి- బనకచర్ల విష యంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోందని, మిగతావి 2లో



## గ్రూప్ వన్‌లో అవకతవకలపై పిటిషన్లు

ఎలాంటి అవకతవకలు లేవన్న టీజీపీఎస్సీ వాదనలు విని విచారణను నేటికి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్,జులై3(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పిటిషన్లపై విచారణను హైకోర్టు శుక్రవా రానికి వాయిదా వేసింది. తెలుగు మీడియం మిగతావి 2లో

## పైరసీపై కఠిన చర్యలు

- ఎఫ్.డి.సీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు
- సినిమా ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి కృషి: ఎఫ్.డి.సి చైర్మన్ దిల్ రాజు



**హైదరాబాద్,జులై3(జర్నలిస్ట్ వార్త):** సినీ పరిశ్రమలో పైరసీని అరికట్టెందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, ఇందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. గురువారం ఎఫ్‌డీసీ ఎండీ సిహెచ్ ప్రియాంకతో కలిసి సమాచార శాఖ ఎఫ్‌డీసీ బోర్డు రూమ్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఉప ముఖ్యమంత్రితో పలు కీలక మిగతావి 2లో

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్

(మొదటి పేజీ తరువాయి)

భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

# 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. శనివారం నాడు అసెంబ్లీకి ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించి.. ఉదయం 10 గంటలకు బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. అనంతరం చార్మినార్ దగ్గర ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారని కమలం పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. బీజేపీ హైకమాండ్ ఆదేశాల మేరకే రామచంద్రరావును పార్టీ చీఫ్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. కానీ, రామచంద్రరావు ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేసిన గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ నామినేషన్ వేయడానికి ప్రయత్నించినప్పటికీ కౌన్సిల్ సభ్యుల బలం లేకపోవడంతో ఆయన నామినేషన్ తీసుకోలేదు. దీంతో అసంతృప్తితో ఉన్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. అలాగే, అధ్యక్ష రేసులో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్‌లు కమలం పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు రామచంద్రారావుకు మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. దీంతో కిషన్ రెడ్డి స్థానంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎన్నికయ్యారు. ఆయన శనివారం నాడు పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నారు.

# పదేళ్లపాటు బిసిలు యాదికి లేరా..?

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రంగా పరిగణి స్తున్నామని, పార్టీ నేతలు మాట్లాడేటప్పుడు చూసుకుని మాట్లాడాలని సూచించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడితే ఎలా? అని మండిపడ్డారు. క్రమశిక్షణ విషయంలో రాజీపడేది లేదని, బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.


# రోశయ్యకు అరుదైన గౌరవం

**● ఆయన జయంతి వేడుకలనుఅధికారికంగా నిర్వహిస్తున్నాం ● 16సార్లు బడ్జెట్ సమర్పించిన ఘనత రోశయ్యదే జయంతి ● సందేశంలో సిఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్,జులై3(జర్నలిస్ట్ వార్త):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఆయన్ను స్మరించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రె స్ ప్రభుత్వంలో 16సార్లు ఆర్థిక శాఖ మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని కొనియాడారు. రోశయ్య జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని తమ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. తమ ప్రభుత్వం అరుదైన గౌరవం ఆయనకు కల్పించిందని సిఎం పేర్కొన్నారు. రోశయ్య సుమారు 50 ఏళ్లు రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నా వివాదరహితుడిగా పేరు పొందారని సిఎం అన్నారు. సమైక్య ఎపికి ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన తర్వాత తమిళనాడు గవర్నర్‌గా కూడా ఆయన సేవలందించారని ఆయన తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఎస్‌ఐ మృతి



**సిద్దిపేట, జులై3(జర్నలిస్ట్ వార్త):** సిద్దిపేట జిల్లాలోని చేర్యాల గేటు వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫిల్మ్‌నగర్ ఎస్‌ఐ రాజేశ్వర్ మృతి చెందాడు. అర్ధరాత్రి లారీ, కారు ఢీకొన్న ప్రమాదంలో ఫిల్మ్‌నగర్ ఎస్సై రాజేశ్వర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం ఆయన్ను ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద బందోబస్తు ముగించుకొని వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఎస్సై రాజేశ్వర్ స్వస్థలం సంగా రెడ్డిలోని చాణక్యపురి కాలనీ. వారం రోజుల క్రితమే హైదరా బాద్‌లోని ఫిల్మ్‌నగర్ పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. రాజేశ్వర్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. 1990లో ఆయన పోలీసు శాఖలో ఉద్యోగంలో చేరారు. ఈ ఘటనతో స్థానిక పోలీసులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# ఫ్యూచర్ సిటీ దేశానికి ఫ్యూచర్

(మొదటి పేజీ తరువాయి)

నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని చెప్పారు. మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిం చారు. 'పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్సల్టెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాంఅని సీఎం తెలిపారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడు తూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్‌ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిం దని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తు లను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.

# ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించి నట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్-ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు.'ఇవాళ మన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, ఘనా బిడ్డ డాక్టర్ క్వామే న్క్రుమాకు నివాళులర్పించే గౌరవం నాకు లభించిందని' అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్ట రాజనీతి, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రామణి మహామా చేతుల మీదుగా ఘనా జాతీయ గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందుకున్నారు. 1.4 బిలియన్ల భారతీయుల తరపున ఈ అవార్డును స్వీకరిస్తున్నానని చెప్పిన మోదీ.. ఈ గౌరవాన్ని భారతదేశ యువత ఆకాంక్షలు, సాంస్కృతిక, సంప్రదా యాలు, వైవిధ్యం, ఇంకా ఘనా - భారత్ మధ్య చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. ఈ గౌరవాన్ని అందించినందుకు ఘనా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో పర్యటించడం తనకు లభించిన గౌరవమని హర్షం వ్యక్తంచేశారు. ఘనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతోందని కొనియాడారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోంది. సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఆ మార్పునకు దోహదం చేస్తున్నాయి. గ్లోబల్‌సౌత్ గళం వినిపించకుండా ఆ పురోగతి సాధ్యంకాదు అన్నారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని మా ప్రజలు సంకల్పంతో ఉన్నారు. బలమైన భారత్.. సుస్థిరమైన ప్రపంచానికి దోహదం చేస్తుంది. ఆఫ్రికా అభివృద్ధి దిశగా చేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తాం. మన దేశాల పురోగతికి పరస్పరం సహకరించు కుందామని మోదీ పిలుపునిచ్చారు. జీ20కి భారత్ సారథ్యం వహిస్తోన్న తరుణంలోనే ఆ గ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సందర్శించడం ఇదే ప్రథమం.

# అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

**● చికిత్స కోసం యశోదాలో చేరిక**




**హైదరాబాద్,జులై3(జర్నలిస్ట్ వార్త):** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. గత కొద్ది రోజులుగా కెసిఆర్ సీజనల్ జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. అయితే గురువారం ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి నగరంలో నందినగర్‌లోని తన నివాసానికి కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. గత వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు జర్వం ఆయన్ని ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్ కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఆయనకు జ్వరం తీవ్రం కావడంతో ఆస్పత్రికి తీసుకుని వచ్చారు. కెసిఆర్ వెంట భార్య శోభారాణి, కెటిఆర్,హరీష్ రావు, మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఉన్నారు.

# బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

(మొదటి పేజీ తరువాయి)

ఎపి సిఎం చంద్రబాబు నాయుడును ఒక్క మాట కూడా అనలేదంలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీ బిల్లు విషయంమై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకి లేఖ రాస్తున్నామని చెప్పారు. ఈ నెల 17న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జాగృతి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్ రోను విజయంతం చేయాలన్నారు. రైల్ రోకోకు సంబంధించిన పోస్టర్‌ను హైరదాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడగట్టామన్నారు. బీసీ బిల్లుపై బీజేపీ చొరవ తీసుకోవాలని, ఈ విషయమై ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు లేఖ రాశామని చెప్పారు. ఆయన చొరవ తీసుకోని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా బీజేపీపై ఖర్గే ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాత లెక్కలే చెబుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలన్నారు. జూలై 17న రైల్ రోకో నిర్వహించి తెలంగాణ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రతి రైలును ఆపుతామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తామని వెల్లడించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తున్నదని విమర్శించారు. ఏపీ సీఎంను ఒక్క మాట కూడా అనలేదని ధ్వజమెత్తారు. కొందరి కాంట్రాక్టుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని చెప్పారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపాలని గట్టిగా కొట్లాడాలని చెప్పారు.

# గ్రూప్ వన్‌లో అవకతవకలపై పిటిషన్లు

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులకు సరైన మార్కులు వేయలేదని పలువురు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదన్నారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు. కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తవం. అక్కడ ఉన్న రెండు కేంద్రాలలో 1500 మంది అభ్యర్థులు మెయిన్స్ రాశారు. మిగతా పరీక్షా కేంద్రాల్లో రాసిన వాళ్లలో అంతకంటే ఎక్కువ మందే ఎంపికయ్యారు. కోఠిలోని రెండు కేంద్రాలను కేవలం మహిళలకు కేటాయించడంతో సౌకర్యాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు ఏవేవో అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారు. వారు చేస్తోన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవు. కేవలం అపోహలు మాత్రమేనని వాదించారు. గ్రూప్ 1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95 శాతం, ఆంగ్ల మాధ్యమం అభ్యర్థులు 89.88 శాతం, ఉర్దూ మాధ్య మంలో 0.1 శాతంగా ఉన్నారు. ఏపీలో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఆంగ్ల మాధ్యమ అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారు. టీజీపీఎస్సీకి తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమ అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్ష లేదు. అందరికీ నిపుణులు ఎంపిక చేసిన అంశాల ఆధారంగా మార్కులు వేశా రని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఎవాల్యుయేటర్‌కు ఏమైనా మార్గదర్శకాలు న్నాయా అని ప్రశ్నించింది. టీజీపీఎస్సీ నుంచి వివరాలు తీసుకొని సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామని నిరంజన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. దీంతో విచారణను ఉన్నత న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది.

# పైరసీపై కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాలు నిర్వహించామని, సినిమా ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైతే నూతన నిబంధనల రూపకల్పన కూడా చేస్తామని అయన వెల్లడించారు. ఎఫ్‌డీసీ నోడల్ ఏజెన్సీగా , ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సైబర్ సెల్, పోలీస్ శాఖల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సినిమా షూటింగ్‌లకు ఆ÷-లైన్ అనుమతుల ప్రాసెస్‌తో పాటు వీడియో పైరసీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని దిల్ రాజు పేర్కొన్నారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందరం కలిసి ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఫ్‌డీసీ ఎండీ సిహెచ్. ప్రియాంక మాట్లాడుతూ సినిమా జర్నలిస్టుల అక్రిడిటేషన్ అంశంపై సమీక్ష జరిపి, సాధ్యసాధ్యాలపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇండస్ట్రీ సమస్యలపై ఎవరైనా తమ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తప్పకుండ తాము కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

# అసమర్థ పాలన వల్లే రాష్ట్రంలో యూరియా కొరత:ఎంపి డికె అరుణ



**హైదరాబాద్,జులై3(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో యూరియా కొరతపై రైతుల్లో అపోహలు కలిగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ నేతలు కేంద్రాన్ని టార్గెట్ చేస్తూ చేస్తున్న అసత్య ప్రచారాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోందని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థ పాలన వల్లే ఏర్పడిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎక్కడా ఎరువుల కొరత లేకపోయినా, ఒక్క తెలంగాణలో మాత్రమే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం దారుణమన్నారు. సరఫరా, నిల్వల ప్రణాళికలో వైఫల్యం వల్లే రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కారు సరఫరా, నిల్వల ప్రణాళికపై వైఫల్యం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఎరువుల విషయంలో రాష్ట్ర రైతులు ఎలాంటి అపోహలో పడొద్దని, ఈ రబీ సీజన్‌కు రాష్ట్రానికి అవసరమైన యూరియాను కంటే ఎక్కువగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సరఫరా చేసిందన్నారు.రాష్ట్రానికి అవసరం 9.5 లక్షల మెట్రిక్ టన్నులైతే కేంద్రం 12.02 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా పంపిందని గుర్తు చేశారు. ఇదే కాకుండా డీఏపీ, ఎన్‌పికెఎస్ వంటి అన్ని ఎరువులూ రాష్ట్ర అవసరానికి మించి పంపించా మన్నారు. డీఏపీ కోసం 1.47 లక్షల టన్నులు అవసరం ఉండగా, 1.72 లక్షల టన్నులు పంపించడమే దీనికి ఉదాహరణ అని అన్నారు. కేంద్రం ఎప్పటికప్పుడు రాష్ట్ర అవసరాలను అంచనా వేసి అధికంగా సరఫరా చేస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పంపిణీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మార్క్‌ఫెడ్ దివాళా తీసిందని చెబుతూ ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలను రైతులపై మోపడం, కొన్ని కోఆపరేటివ్ సంఘాల్లో ఎరువులు నిల్వ వేసి బ్లాక్ మార్కెట్‌కు తిప్పడంపై ఆరోపణలు రావడం ఈ పరిస్థితికి నిదర్శనం. అసలు సమస్య రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం. కానీ దాన్ని కప్పిపుచ్చుకు నేందుకు కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేయడం అనైతిక చర్యగా ఆమె అభివర్ణించారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 4 జులై 2025

# ఉద్యనా పంటలు పై రాయితీ లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## -ఉద్యనా శాఖ అధికారి శ్రావణి




**సత్తుపల్లి/జూన్3(జర్నలిస్ట్ వార్త):** ఉద్యానా పంటల సాగు విస్తీర్ణం పెంచటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి ఉద్యనా శాఖ అధికారి శ్రావణి తెలిపారు. గురువారం సత్తుపల్లి మండలం, గంగారం రైతువేదికలో ఏర్పాటు చేసిన ఉద్యానా శాఖ పథకాల గురించి రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యనా శాఖ అధికారి శ్రావణి మాట్లాడుతూ రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం లో భాగంగా శాశ్వత కూరగాయలు పందిర్లు ఏర్పాటు చేసుకుని తీగజాతి కూరగాయలు పండించే రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు వరకు సబ్సిడి ఇవ్వటం జరుగుతుంది. యం. ఐ.డి.హెచ్ (మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డవలప్మెంట్ ఆఫ్ హార్టీకల్చర్ )పథకంలో భాగంగా ప్లాస్టిక్ మల్చింగ్, పండ్లు తోటలు, పూలతోటలు, హైబ్రిడ్ కూరగాయల సాగు పెంపుకై రాయితీ ఇవ్వటం జరుగుతుంది.ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుకై ఎకరాకు 4200 చొప్పున నాలుగు సంవత్సరాలు పాటు రైతు బ్యాంకు అకౌంట్ నందు జమ చెయ్యబడుతుంది అని తెలిపారు.మైక్రో ఇంగేషన్ ప్రాజెక్ట్ లో భాగంగా రైతులకు సబ్సిడీ పద్ధతి లో డ్రిప్ పరికారాలు ఇవ్వటం జరుగుతుంది. రైతులు ఈ రాయితీలు సద్వినియోగం చేసుకుని ఉద్యాన పంటలు సాగు పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయి వాసంతి, రైతులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సభను విజయవంతం చెయ్యండి

## -జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు



**హుజురాబాద్/జూలై3(జర్నలిస్ట్ వార్త):**నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సభను విజయవంతం చేయాలని జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ అంబాల రాజు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు ఈ సభకు జమ్మికుంట మండలం నుండి మేధావులు కార్మికులు కర్షకులు దళితులు బీసీలు పెద్ద ఎత్తున హాజరుకావాలన్నారు.జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్.. అనే నినాదంతో భావి ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్న తరుణంలో,రేపు జరిగే ఈ సభను విజయవంతం చేయాలని రాబోయే స్థానిక సంస్థలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రక్షించే విధంగా మతతత్వ శక్తుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయాలని, దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న దళిత బీసీ వ్యతిరేక విధానాన్ని ఎండగట్టాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో దళితలకు బీసీలకు పెద్దపీట వేసి అన్నిట్లో వారికి అవకాశాలు ఇస్తున్నారు కేంద్రం మెడలు వంచి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగింది మరియు బీసీ డిక్లరేషన్ ద్వారా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో పోటీ చేసే అభ్యర్థులకు 42% రిజర్వేషన్ అవకాశం కల్పించి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగుర వేసే ఆలోచన మేరకు రేపు ఎల్బీ స్టేడియంలో జరుగబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విజ్ఞాన భారతి విద్యార్థులు



**పర్వతగిరి/జూలై3(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రస్థాయి పోటీలకు విజ్ఞాన భారతి విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాలకు కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ తెలిపారు గురువారం ఆయన మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండ నందు జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో మండలంలోని చింత నెక్కొండ గ్రామం విజ్ఞాన భారతి విద్యాలయం విద్యార్థులుఅండర్ 14 ట్రైత్లిన్ విభాగంలో తోకల రిత్విక్, అండర్ 12 రన్నింగ్ విభాగంలో పస్తం శివకుమార్ లు పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరు ఈనెల 6న హనుమకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొటారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

# ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే సభను విజయవంతం చేయాలి..

## -ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





**వైరా/జూలై3(జర్నలిస్ట్ వార్త):**ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వరరావు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ. ఈ నెల 4న గ్రామస్థాయి నేతలతో హైదరాబాద్ లోని లాల్ బహుదూర్ స్టేడియంలో (ఎల్బి స్టేడియం) ఏర్పాటు చేయబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..గ్రామ స్థాయి అధ్యక్షులతో నేరుగా మాట్లాడాలని ఆలోచనతో నిర్వహించ తలపెట్టిన సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని, ఆ సభను విజయవంతం చేయాలని నాయకులకు, మరియు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. ఐదు మండలాల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, ఎన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, సింగరేణి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగీలాల్ నాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, చెరుకుమల్లి రవి, పల్లపు కొండలు, పణితి శ్రీను, శ్రీరామనేని తిరుపతిరావు, కోసూరి శ్రీను, పాలేటి నరసింహారావు, దర్నా రాజశేఖర్, గరిడేపల్లి కిషోర్, తోటకూర గోపి, వీరంశెట్టి సీతారాములు, పల్లం రాజు, అది ఆనందరావు, పణితి సైదులు, తెళ్ళురి వీరయ్య రేగళ్ల ఎర్ర శీను, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్



**వైరా/జులై3(జర్నలిస్ట్ వార్త):** వైరా మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్ల ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా గురువారం పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ,మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడి కళ సహకారం చేయాలని ఉద్దేశంతో పట్టాలు పంపిని చెయ్యడం జరిగిందన్నారు. ఏ ఒక్కరు ఈ రాష్ట్రంలో నివాస గృహం లేకుండా నివసించకూడదని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని పెద్దలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆలోచన విధానాలతో ఈ రాష్ట్రంలో ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో అధిక సంఖ్యలో పేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడంతో పాటు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పోయిన కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకున్నాడు కానీ ఈ రాష్ట్రాన్ని ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తూ ప్రజా పరిపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు బురదజల్లే కార్యక్రమం చేస్తుంది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మాజీ మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, బిడికే రత్నం, శ్రీరామనేని తిరుపతిరావు, దర్నా రాజశేఖర్, గరిడేపల్లి కిషోర్, కర్నాటి హనుమంతరావు, తెళ్ళురి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్రూ చక్రి జన్మదిన వేడుకలు





**కల్లూరు/జులై3(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అనుచరులు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొట్రూ అర్జున్ రావు కుమారుడు, యువ నాయకులు పొట్రూ చక్రి జన్మదిన వేడుకలు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి పాల్గొని కేక్ కట్ చేసి చక్రికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు అనంతరం కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు ఫ్రూట్స్ ,బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, ధారా రంగ, దామాల సురేష్ బాబు,దామాల రాజు, బైర్ల కాంతారావు ,ఉబ్బన కరుణాకర్ రావు,శ్రీనివాసరావు, నల్లగట్ల పుల్లయ్య,ఉస్మాన్, తురా బలి ,వేము దినాకర్,ఖమ్మం పాటి వీరస్వామి, ఎస్ కే బాజీ, ఎర్రబోయినపల్లి చక్రి యువసేన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల సంసిద్ధత కొరకు బీజేపీ మండల కార్యవర్గ సమావేశం



**సత్తుపల్లి/జూలై3(జర్నలిస్ట్ వార్త):**స్థానిక సంస్థల ఎన్నికల కొరకు బీజేపీపార్టీ నాయకుల సంసిద్ధం కావాలని నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు మరియు జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రాఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు అన్నారు.గురువారం సత్తుపల్లి మండల కార్యవర్గ సమావేశం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సత్తుపల్లి మండల అధ్యక్షులు శాలి శివ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ,సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడు జరిగినా నాయకులందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి బూతు స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని, అన్ని స్థానాల్లో భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేసేవిధంగా చూడాలని వారందరికీ నిర్దేశించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్ మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులు రహం తుల్లా, సీనియర్ నాయకులు పమ్మి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మి నారాయణ,నరసింహమూర్తి సీనియర్ నాయకులు వసంతరావు, సుభానీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం



**రాయపర్తి/జులై3(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు ఐత రవి తల్లి ఐత ఎల్లమ్మ ప్రమాదవశాత్తు కాలుకు గాయమై హన్మకొండ గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా గురువారం ఎల్లమ్మ వైద్య ఖర్చుల నిమిత్తం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,కర్ర రవీందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్,మాజీ సర్పంచ్ లిగారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ లిఐత రాంచందర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్,పోగులకొండ వేణు, ఎండీ యూసఫ్, సంకినేని ఎల్లస్వామి, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, పిరని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# భాధ్యతలు స్వీకరించిన టాస్క్ ఫోర్స్ ఏసిపి, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్



**ఖమ్మం బ్యూరో/జులై3(జర్నలిస్ట్ వార్త):** టాస్క్ ఫోర్స్ ఏసిపి గా సత్యనారాయణ,ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా ఇన్స్పెక్టర్ చిట్టిబాబు గురువారం భాధ్యతలు స్వీకరించారు.అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు.

# దశ దిన కర్మకు హాజరైన డాక్టర్ కోట రాంబాబు




**ఎర్రుపాలెం/జులై3(జర్నలిస్ట్ వార్త):** మండలం పరిధిలో బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు మారపాక బాబురావు తల్లి ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం పొందగా వారి దశదిన కర్మకు గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు, హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు నాయకులు కోట జయరాజు, బొబ్బిళ్ళపాటి బాబురావు, మేకల రమేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి/జులై3(జర్నలిస్ట్ వార్త):**రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళను పోలీస్ ల సహాయం తో హాస్పిటల్ కు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు.వివరాల్లోకి వెళ్ళితే వరంగల్ రంగశాయి పేట వద్ద వరంగల్ ఖమ్మం -జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు గాయాలయ్యాయి.అటుగా వెళ్తున్న శ్రీనివాస్ రెడ్డి మహిళను చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు.

# ఎస్ఐ రాజేందర్ ను సన్మానించిన సర్పంచ్



**రాయపర్తి/జులై 3(జర్నలిస్ట్ వార్త):** మండల ఎస్ఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ముత్యం రాజేందర్ ను గురువారం కాట్రపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.

# విద్యుత్ షాక్ తో రెండు లేగ దూడలు మృతి



**పర్వతగిరి/జూలై3(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రానికి చెందిన బొట్ల కొమురయ్య కు చెందిన రెండు లేగ దూడలు గురువారంవిద్యుత్ షాక్ తో మరణించాయి. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం. రోజూ మాదిరిగానే తన పశువులను మేతకు తీసుకుని వెళ్లిన క్రమంలో ట్రాన్స్ఫార్మర్ దగ్గర ప్రమాదవశాత్తు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో తీగలు తగిలి లేగ దూడలు మరణించాయని తెలిపారు.

# సాదిక్ ఆలీ సేవలు చిరస్మరణీయం

## - ఎమ్మెల్యే రాగమయి దయానంద్

## -ప్రైవేట్ పాఠశాల వద్దు- ప్రభుత్వ పాఠశాల ముద్దు ఉషా సాదిక్ ఆలీ





**కల్లూరు/జులై3(జర్నలిస్ట్ వార్త):** తోపుడు బండి సాధిక్ ఆలీ సేవలు చిరస్మరణీయమని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు.గురువారం తోపుడు బండి ఫౌండర్ దివంగత సాధిక్ ఆలీ జన్మదిన సందర్భంగా ఆయన భార్య ఉషా సాధిక్ ఆలీ, కుటుంబ సభ్యులు ప్రభుత్వ పాఠశాలలకు సుమారు నాలుగు లక్షల రూపాయల విలువైన డ్యూయల్ డెస్క్ సాదిక్ ఆలీ జ్ఞాపకార్థం వితరణ చేయడం జరిగింది. ఉర్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాదిక్ఆలీ సేవలు చిరస్మరణీయమని, ఎంతో ఉన్నత ఆలోచన ఉంటే నే ఇలాంటి సేవలు సాధ్యమని తోపుడు బండి ఫౌండేషన్ ద్వారా కల్లూరు మండలం వ్యాప్తంగా గత కొన్ని సంవత్సరాలుగా అన్ని ప్రభుత్వ స్కూళ్లలో పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, షూస్ ,బెల్టులు, నోట్ బుక్స్,సైకిల్స్ అందించారని అలాంటి మహోన్నత వ్యక్తి మన మధ్య లేకపోయినా కూడా ఆయన సతీమణి ఉషారాణి ఆయన చేసిన సేవలు కొనసాగిస్తూ ఈరోజు కల్లూరు మండలం లో కొర్లగూడెం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు 16,ప్రాథమిక పాఠశాలఎంపీపీ ఎస్ కల్లూరు కు18,ప్రాథమిక పాఠశాల ఖాన్ ఖాన్ పేట కు21డ్యూయల్ డెస్క్ లు సుమారు 4 లక్షల విలువైనవి అందజేశారని అన్నారు. తన భర్త సాధిక్ ఆలీ మరణించినా కూడా, ఆయన ఆశయాలను ఉన్నత ఆలోచనలతో వ్యయ ప్రయాసలు లెక్క చేయకుండా వారు చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శనీయమని తోపుడు బండి ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ఉషా షాది కాళీ మాట్లాడుతూ నా భర్త చేసే సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎంత ఖర్చైనా కూడా వెనకాడే ప్రసక్తి లేదని నా ఉద్యోగ అనంతరం కూడా పూర్తిగా తోపుడు బండి సేవలో నిమగ్నమై ఉంటానని, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, ధారా రంగ, బైర్ల కాంతారావు, మట్టా రామకృష్ణ,దాయాల కిషోర్ దత్, సాధిక్ ఆలీ కుటుంబం సభ్యులు, తోపుడు బండి సైన్యం, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాఅందించాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి/జూలై3(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన అందించేందుకు ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఆయన భూపాలపల్లి మండలంలోని ఎస్.ఎన్.కొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి పాఠాలు చదివించారు. విద్యార్థుల్లో చదువుపట్ల ఆసక్తి పెరిగేలా, అభ్యసనా సామర్థ్యాలు మెరుగయ్యేలా ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం అదనపు సమయం కేటాయించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తక్కువగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్, పిల్లలను చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. 5వ తరగతిలో నలుగురు విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరిన సందర్భంగా ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో వ్యత్యాసం ఏంటని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మంచిగా విద్యాబ్యాసం జరుగుతుందని, ఉపాధ్యాయులు మంచిగా పాఠాలు భోదిస్తున్నారని తెలుపుగా విద్యార్థులను అభినందించారు.పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పూర్తి సంఖ్యలో పుస్తకాలు అందేలా చూడాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, కేంద్రంలో చిన్నారుల నమోదు సంఖ్య, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అంగన్ వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్యం, మాతృ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అంగన్వాడి కార్యకర్తలు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఆరోగ్య సమసమాజానికి కృషి చేయాలని సూచించారు. అంగన్ వాడి నుండే బాల్యం బలోపేతం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంపిడిఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్ వసతి గృహం లో సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

## - వసతి గృహం సంక్షేమ అధికారి కొలిపాక సుమన్



**హుజురాబాద్/జులై3(జర్నలిస్ట్ వార్త):** ఎస్సీ హాస్టల్ వసతి గృహం లో సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని వసతి గృహం సంక్షేమ అధికారి కొలిపాక సుమన్ అన్నారు. హుజరాబాద్లోని ప్రభుత్వ ఎస్సీ కళాశాల వసతి గృహం ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ విద్యార్థులకు అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోంది దని. మొత్తం 200 సీట్ల సామర్థ్యం కలిగిన ఈ వసతి గృహంలో ప్రస్తుతం 30 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. ఇంకా 170 సీట్లు అందుబా టులో ఉన్నాయని వసతి గృహం సంక్షేమ అధికారి కొలిపాక సుమన్ గురువారం ఒక ప్రతిక ప్రకటనలో తెలియ జేశారు.ఈ ఖాళీలలో ఎస్సీ విద్యార్థులకు 138 సీట్లు, ఎస్టీ విద్యార్థులకు 9 సీట్లు, బీసీ విద్యార్థులకు 20 సీట్లు, ఓసీ విద్యార్థులకు 3 సీట్లు కేటా యించబడ్డాయి.అర్హులైన విద్యార్థులందరూ ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకొ ని, నాణ్యమైన వసతి సౌకర్యా లతో కూడిన విద్యను పొందాలని ఆయన పిలుపునిచ్చారు.అత్యాధునిక సౌకర్యాలతో విద్యార్థుల సంక్షేమం ఈ వసతి గృహం విద్యార్థులకు కేవలం ఆశ్రయం మాత్రమే కాకుండా, వారి చదువుకు,వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడే అనేక సౌకర్యాలను అందిస్తోం ది.హాస్టల్లో గీజర్ సౌకర్యం అందుబాటులో ఉండటంతో విద్యార్థులు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా వేడి నీటిని పొందవచ్చు. పౌష్టి కాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారానికి ఆరు కోడిగుడ్లు, ఆరు అరటి పండ్ల ను అందిస్తున్నారు. అంతే కాకుండా, విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించేందుకు వారానికి రెండుసార్లు చికెన్, నెలకు రెండుసార్లు మటన్ అందిస్తున్నామని వసతి గృహం సంక్షేమ అధికారి తెలిపారు.ఆధునిక విద్యకు అవసరమైన కంప్యూటర్ సౌకర్యం వసతి గృహంలో ఏర్పాటు చేశారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులు, పరిశోధనలు మరియు ఆన్లైన్ తరగతుల కోసం దీనిని ఉపయోగించు కోవచ్చు. విజ్ఞానాన్ని పెంపొం దించుకో వడానికి వీలుగా లైబ్రరీ పుస్తకాలు అందు బాటులో ఉంచబడ్డాయి. పరిశు భ్రమైన తాగునీటి కోసం మినరల్ వాటర్ సౌకర్యం కూడా కల్పించారు.వీటన్నిటి తో పాటు, విద్యార్థుల వ్యక్తిగత ఖర్చుల కోసం నెలకు రూ. 500 పాకెట్ మనీని నేరుగా వారి బ్యాంక్ అకౌంట్లలోకి జమచేసే సౌకర్యం ఉండటం విశేషం. ఇది విద్యార్థుల ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు, వారికి స్వాతంత్ర్యాన్ని కూడా అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఆసక్తి గల విద్యార్థులు తక్షణమే వసతి గృహం సంక్షేమ అధికారి కొలిపాక సుమన్ను 9603880421 నంబర్కు సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని, భవిష్యత్తునుతీర్చిదిద్దుకోవడానికి ఇది ఒక చక్కటి వేదిక అని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుమన్ పునరుద్ఘాటించారు.

# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల అమలు

## -రఘునాథపాలెం మండలం వేపకుంట్ల లో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం బ్యూరో/జూన్3(జర్నలిస్ట్ వార్త):** అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు సి.ఆర్.ఆర్.(ఎస్.సి.పి.) నిధులు 50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తొలి విడతలో గుడిసెల్లో ఉన్న నిరుపేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, ఇంకా ఎవరైనా గుడిసెలలో ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు రాని పక్షంలో ప్రతిపాదనలు అందించాలని వెంటనే మంజూరు చేస్తామని, దశల వారీగా మిగిలిన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయన్నారు.గ్రామంలో గుడిసెలో ఉంటున్న వారి ఫోటోలు తీసుకొని రావాలని మంత్రి తెలిపారు. గ్రామంలో నిరుపేదలైన అర్హులకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ అశోక్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, వేపకుంట్ల గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఏసీపీ మాధవికి నీ సన్మానించిన జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి

**హుజురాబాద్/జూలై3(జర్నలిస్ట్ వార్త)** :హుజూరాబాద్ ఏసీపీ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వాసంశెట్టి మాధవి ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సరిత జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. శాంతిభద్రతలను కాపాడటంలో మాధవికి మంచి పేరు ఉందని, అలాగే భవిష్యత్ లో మరింత పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు.

## మంత్రి తుమ్మల నీ కలసిన సత్తుపల్లి పట్టణ సీఐ శ్రీహరి



**సత్తుపల్లి/జూలై3(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నీ సత్తుపల్లి సీఐ గా తుమ్మలపల్లి శ్రీహరి నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను గురువువారం మర్యాద పూర్వకంగా కలిశారు. సీఐ ఖమ్మం మహిళా పోలీసు స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా పనిచేశారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన తెల్లబోయిన కిరణ్ మల్టీజోన్ -1 ఐజి ఆఫీస్ లో రిపోర్ట్ చేయనున్నారు. శ్రీహరి సత్తుపల్లి సీఐ గా బాధ్యతలు తీసుకోనున్నారు.

# ఉప్పరపల్లిలో పీరిమ్మల సందడి

## కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్న భక్తులు



పీరిమ్మలను గ్రామంలో తిప్పుతున్న హిందూ ముస్లిం సోదరులు

**చెన్నారావుపేట/జూలై3(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గురువారం పీరిమ్మలు సందడి చేశాయి. మొహర్రం పండుగ వేడుకలను పురస్కరించుకొని గ్రామంలోని ముస్లిం హిందూ సోదరులు కలిసి పీరిమ్మలను ఇంటింటికి తిప్పారు.పీరిమ్మలకు కుడుకలు, దట్టీలను కానుకగా సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు షరీఫ్, సోహెల్, ఇస్మాయిల్, సంజేర్, ఫరీద్, ఆజం, ఆఫీల్, ఫసి, రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

**చెన్నారావుపేట/జూలై3(జర్నలిస్ట్ వార్త):** ఐదుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి గురువారం తెలిపారు. మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో గ్రామ శివారులో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద నరిశెట్టి సతీష్, మహమ్మద్ యాకూబ్ పాషా, పుట్టి గోపి, మంద వెంకన్న, మహమ్మద్ పాషా లు ఐదుగురు పేకాట ఆడుతుండగా నమ్మదగిన వ్యక్తుల సమాచారం మేరకు పేకాట స్థావరం పై దాడి చేసి వారిని పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద 52 పేక ముక్కలు, రూ.2 వేల 100 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్ళు వెంకట్, సాయి కృష్ణ, రమేష్, పాల్గొన్నారు.

# భారత రక్షణ రంగం బలోపేతం దిశగా కీలక ముందడుగు

## రూ. 1.05 లక్షల కోట్ల విలువైన సైనిక పరికరాల కొనుగోలుకు ఆమోదం

**హైదరాబాద్,జులై3(జర్నలిస్ట్ వార్త):** భారత రక్షణ రంగంలో స్వదేశీ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో భారీ ముందడుగు వేసింది. సుమారు రూ. 1.05 లక్షల కోట్ల విలువైన సైనిక పరికరాలు, ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్ అధ్యక్షతన ఉన్న రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) గురువారం ఆమోదం తెలిపింది. ఈ కొనుగోళ్లన్నీ పూర్తిగా దేశీయ కంపెనీల నుంచే చేపట్టనుండటం 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి పెద్ద ఊతంగా నిలవనుంది.ఈ సమావేశంలో త్రివిధ దళాల అవసరాల కోసం క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలు (ఎలక్ట్రానిక్ వార్ఫేర్ సిస్టమ్స్), ఆర్మర్డ్ రికవరీ వాహనాలు, ఇంటిగ్రేటెడ్ కామన్ ఇన్వెంటరీ మేనేజ్మెంట్ సిస్టమ్ వంటి 10 కీలక ప్రతిపాదనలకు 'అవసర ఆమోదం' లభించింది. వీటితో పాటు నౌకాదళం కోసం మైన్ కౌంటర్ మెజర్ వెస్సెల్స్, సూపర్ ర్యాపిడ్ గన్ మౌంట్ వంటి అత్యాధునిక పరికరాలను కూడా సేకరించనున్నారు. ఈ కొత్త ఆయుధాలు, వ్యవస్థల చేరికతో త్రివిధ దళాల కార్యాచరణ సామర్థ్యం మరింత పటిష్ఠం కానుందని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.ఇటీవల కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సదస్సులో మాట్లాడిన రాజ్?నాథ్ సింగ్, దేశీయ రక్షణ ఉత్పత్తులు రికార్డు స్థాయికి చేరాయని తెలిపారు. "పదేళ్ల క్రితం కేవలం రూ. 43,000 కోట్లుగా ఉన్న మన రక్షణ ఉత్పత్తి, ఇప్పుడు రూ. 1.46 లక్షల కోట్లను దాటింది. అదే విధంగా, రూ. 600-700 కోట్లుగా ఉన్న మన రక్షణ ఎగుమతులు నేడు రూ. 24,000 కోట్ల రికార్డును అధిగమించాయి" అని ఆయన వివరించారు. దేశ భద్రతకు, శ్రేయస్సుకు 'మేక్ ఇన్ ఇండియా' విధానం అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రయాణంలో 16,000కు పైగా ఎంఎస్ఎంఈలు భాగస్వాములై లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని మంత్రి తెలిపారు.

RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
శుక్రవారం 4 జులై 2025

# మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలను ఉధృతం చేయాలి

## - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్




**వర్ధన్నపేట/జులై3(జర్నలిస్ట్ వార్త):** మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలో సిపిఐ వర్ధన్నపేట మండల సమితి సమావేశం జరుగగా ముఖ్యఅతిథిగా హాజరైన పనాస ప్రసాద్ మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వస్తే పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గిస్తామని నిత్యవసర సరుకుల ధరలను నియంత్రిస్తామని విదేశీ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి పదిహేను లక్షల రూపాయలను ఇస్తామని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన మోడీ హామీలన్నీ పక్కకు పెట్టి పాలన కొనసాగిస్తున్నాడని పెట్టుబడిదారీ కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంక్ ఎల్ఐసి నౌకాశ్రయాలు విమానాశ్రయాలు పరిశ్రమలు కారు చౌకగా అమ్మేస్తూ అంబానీ అదానీలకు మేలు చేసే పద్ధతులను కొనసాగిస్తున్నాడని పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకుండా ప్రధానిగా కొనసాగుతున్న మోడీ విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యమాలను అన్ని వర్గాల ప్రజలు చేసే విధంగా సిపిఐ పార్టీ ప్రజలను చైతన్యం చేస్తున్నదని సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని హెచ్చరించారు ఈ సమావేశానికి మండల సిపిఐ సహాయ కార్యదర్శి కడమంచి యాదగిరి అధ్యక్షత వహించగా సిపిఐ మండల కార్యదర్శి ఆరెల్లి రవి, నాయకులు బొడ్డు పెల్లి సాయిలు, లొంకా ఐలయ్య,మెరుగు ఆనందం, పోచంపల్లి ఎల్లయ్య, సిలువుల సోమయ్య,యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు

# అబద్దకోరు కాంగ్రెస్ ను గద్దెదించాలి




**వర్ధన్నపేట/జులై3(జర్నలిస్ట్ వార్త):**అబద్దకోరు కాంగ్రెస్ ను గద్దెదించాలని మండల పార్టీ అధ్యక్షులు తూల్ల.కుమారస్వామి,మండల ఎన్నికల ఇన్చార్జి చింతల.యాదగిరి అన్నారు. గురువారం మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలం,చెన్నారంగ్రామ ఎంపీటీసీ,దమ్మణపేట గ్రామ ఎంపీటీసీ పరిధిలో త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు తూల్ల.కుమారస్వామి,మండల ఎన్నికల ఇన్చార్జి చింతల.యాదగిరి మాటల్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసలను ప్రజలలో చర్చించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న మహిళా భృతి 2500 ఎందుకు ఇస్తలేదు..? కాంగ్రెస్ ఇస్తానన్న 4000 వృద్ధాప్య పెన్షన్ ఎందుకు ఇస్తాలేదు..? కాంగ్రెస్ ఇస్తానన్న 3000 నిరుద్యోగుల బృతి ఎందుకు ఇస్తలేదు.? ప్రతి ఆడబిడ్డకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తా అన్నారు ఎందుకు ఇస్తలేదు..? కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం ఎందుకు ఇస్తలేరు..? దళిత బంధు 10 లక్షలు కాదు. 12 లక్షలు ఇస్తాం అన్న సన్నాసులు ఎందుకు ఇస్తలేరు..?రైతు భరోసా 16000 ఇస్తాం అని చెప్పి 12000 ఇస్తున్న అసమర్ధ కాంగ్రెస్ మీద చర్చ జరగాలి, కౌలు రైతుకి కూడా రైతు భరోసా ఇస్తాం అని ఎందుకు ఇయ్యలేదు..? ఒక్క సంవత్సరం లోపు 2 లక్షల ఉద్యోగుల భర్తీ చేస్తా అని ఎందుకు చేయలేదు..? జాబ్ క్యాలెండర్ ప్రకారం ఎందుకు నోటిఫికేషన్ ఇవ్వవడంలేదు..? డి ఎ లు పీఆర్సీ అన్ని ఇస్తాం అని ఎందుకు మోసం చేసింద్రు..? ఆటో అన్నలకి ఇస్తానన్న 10,000 ఎందుకు ఇయ్యలేదు దొంగ ముఖ్యమంత్రి..?అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నామనేని.అప్పారావు,మాజీ జడ్పీటీసీ మార్గం.బిక్షపతి,మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ.గోపాల్ రావు,గ్రామ పార్టీ అధ్యక్షులు వొట్టిముచుల.సమయ్య,మాజీ వైస్ ఎంపీపీ చూప్పరి.సోమయ్యమాజీ,సర్పంచ్ లు పొనుగోటి.భాస్కర్ రావు,అర్జుల మంగా తిరుపతి,మండల ఇన్చార్జి లు దుగ్యా ల.మాధవ రావు,సిల్వర్.కుమారస్వామి,పెంచల.కుమారస్వామి,ఏరుకొండ.వేణుగోపాల రావు,పీ ఏ సి ఎస్ డైరెక్టర్ చొప్పరి.నరసయ్య,వార్డ్ సభ్యులు సీనియర్ నాయకులు, యువనాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జాతి అస్తిత్వాన్ని చాటి చెప్పేలా ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి.



**వరంగల్/జులై3(జర్నలిస్ట్ వార్త):**మాదిగ జాతి అస్తిత్వాన్ని చాటి చెప్పేలా ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పర్వతగిరి మండలం ఇన్చార్జి గోలి సుధాకర్ మాదిగ అన్నారు. గురువారం పర్వతగిరి మండల కేంద్రం గ్రామపంచాయతీ ఆవరణలో లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పిఅనుబంధ సంఘాల సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పర్వతగిరి మండల ఇన్చార్జి గోలి సుధాకర్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిలుగా ఎంఎస్పి జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరి ఆనందరావు మాదిగ, కో'ఇన్చార్జి ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ గార్లు హాజరై మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అణగారిన కులాల్లో సామాజిక చైతన్యానికి రగిలించిందని అన్నారు.ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి సంఘాల ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చాయని అన్నారు.వారికి కావాల్సినంత ప్రోత్సాహాన్ని సహకారాన్ని మంద కృష్ణ మాదిగ అందించారు.అందువల్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేసిందని అన్నారు.అందులో బాగానే ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు,తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించిందని అన్నారు. ఈ ఫలితాల అన్ని వర్గాలు పొందుతున్నారని అన్నారు.అందువల్ల సమస్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అణగారిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం చైతన్యమై మంద కృష్ణ మాదిగ గారి నేతృత్వంలో మహజనులుగా ఏకమై తెలంగాణ రాజకీయల్లో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆ దిశగా అన్ని కులాలు ఆలోచించాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిన నేపథ్యంలో జూలై 7న జరుగు ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని అన్ని గ్రామాల్లో అన్ని కులాల సమక్షంలో పెద్ద ఎత్తున జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిద్ధం సిద్దు మాదిగ ఎమ్మార్పీఎస్ పర్వతగిరి మండల అధ్యక్షులు బర్ల యాకయ్య మాదిగ నూతనంగా ఎన్నుకోబడిన ఎంఎస్పీ మండల అధ్యక్షులు బొమ్మెర రాజు మాదిగ ఎంఎస్పి ఉపాధ్యక్షులుగా బోట్ల కనకరాజు మాదిగ దెబ్బ ట చిరంజీవి మాదిగ నకరికంటి రామచందర్ మాదిగ బొట్ల మధు మాదిగ బొట్ల భాస్కర్ మాదిగ దెబ్బట భాస్కర్ మాదిగ జీడి గట్టన్న మాదిగ పర్వతగిరి టౌన్ అధ్యక్షులు వెంకన్న మాదిగ రంగన్న మాదిగ ఉప్పస్వామి మాదిగ మరియు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి/జూలై3(జర్నలిస్ట్ వార్త):**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని ఎస్.ఎన్.కొత్తపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. లబ్ధిదారులు జంగా రాణి, నాలుక రామ్మూర్తి, తరగంప కరుణలత ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణం ఎప్పుడు ప్రారంభించారు, ఇప్పటి వరకు ఎంతవరకు పూర్తి చేశారు, ఏవైనా సాంకేతిక లేదా సామగ్రి సంబంధిత సమస్యలున్నాయా?, ఇసుక ఎక్కడి నుండి తీసుకుంటున్నారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు. మండలంలోని కాల్వపల్లి వద్ద ఉన్న ఇసుక స్టాక్‌పాయింట్ నుండి ఇసుక అందుబాటులో ఉందని, లబ్ధిదారులు అక్కడినుండే తీసుకోవచ్చని స్పష్టం చేశారు.ఇంటి నిర్మాణం పనులను దశలవారీగా పూర్తి చేస్తూ సంబంధిత ఫోటోలు, వివరాలను వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణం నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలు పరిశీలించారు. వర్షాలు వల్ల మురుగు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్యం కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రం చేయాలని సూచించారు. ప్రతి కుటుంబం తప్పని సరిగా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమలు వ్యాప్తి జరుగకుండా నియంత్రణ చర్యలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఎంపిడిఓ నాగరాజు, గృహ నిర్మాణ శాఖ ఏఈ రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటాలి



**పర్వతగిరి,జులై 3( జర్నలిస్ట్ వార్త) :** స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటాలని మండల ఎన్నికల ఇంచార్జి జోరిక రమేష్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అన్నారు. గురువారం పర్వతగిరి మండలంలోమాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు కొంకపాక, చౌటపల్లి, అన్నారం, మాల్యా తండా ఎంపిటిసి పరిధిలో మూడేత్తుల తండా, హ్యాట్య తండా , రావూరు, దుపతండా, పెద్ద తండా, ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పర్వతగిరి ఎన్నికల ఇంచార్జ్ జోరిక రమేష్, పర్వతగిరి సొసైటీ అధ్యక్షులు మనోజ్ కుమార్,,మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, చౌటపల్లి క్లస్టర్ ఇంచార్జి బుద్దే వెంకన్న,, మాజీ జడ్పీటీసీ లునవత్ పంతులు, చిన్నపాక శ్రీనివాస్ మండల ఎన్నికల ఇంచార్జిలు, హరికృష్ణ, ఆధామ్,సుభష్, మధుకర్, గంధం బాలరాజు, చింతల శ్రీనివాస్ భానోత్ వెంకన్న, బాబు, పిట్టల రాజు, భాస్కర్, బాల్లే వెంకట్రాజు,హాజరైనారు. మండల ఎన్నికల ఇంచార్జి జోరిక రమేష్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సుమారు రెండు సంవత్సరాలైనా ఎలాంటి అభివృద్ధి చేయలేదని గ్రామాల్లో బి ఆర్ ఎస్,కేసీఆర్ చేసిన అభివృద్ధి మాత్రమే కనబడుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నాడు,పరిపాలన చేతగాక ప్రతిపక్షల పై చౌకబార్ మాటలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పరువు తీస్తున్నాడు అన్నారు.

మీ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజలతో చర్చించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇస్తా నన్న మహిళా భృతి 2,500 ఎందుకు ఇవ్వలేదు...? కాంగ్రెస్ ఇస్తానన్నా నాలుగు వేల వృద్ధాప్య పెంచిన ఎందుకు ఇవ్వలేదు...? కాంగ్రెస్ ఇస్తానన్న మూడువేల నిరుద్యోగుల భృతి ఇవ్వలేదని, ప్రతి ఆడబిడ్డకు ఎలక్ట్రిక్ స్కూటీ, కల్యాణ లక్ష్మి లో తులం బంగారం ఎందుకు ఇస్తలేరు... దళిత బంధు 10 లక్షలు కాదు 12 లక్షలు ఇస్తాం అన్నా సన్నాసులు ఎందుకు ఇస్తలేరు...?? రైతు భరోసా 16,000 ఇస్తాం అని చెప్పి 12,000 ఇస్తున్న అసమర్ధత కాంగ్రెస్ మీద చర్చ ప్రజలతో జరగాలి...!! కౌలు రైతుకు రైతు భరోసా ఇస్తాం అని ఎందుకు ఇవ్వలేదు...? ఒక సంవత్సరం లోపు రెండు లక్షల ఉద్యోగులు భర్తీ చేస్తామని చెప్పి చేయలేదు...? జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్ ఇవ్వలేదని, ఆటో అన్నలకి ఇస్తానన్న 10,000 ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ మాజీ సీఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, మీ గ్రామాలలో ప్రజలకు చెప్పి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేయాలని కోరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచులు, ముఖ్య కార్యకర్తలు, కరిమిళ్ల మోహన్ రావు, గోపగాని రాజు, వర్కల రమేష్, రాజశేఖర్, దేవీలాల్, మట్టపెల్లి వంశీ, చిన్న మాధవరావు, తిరుపతి, కిషన్, కిషోర్, రవి, భూక్యా రవి, మూడు రవి, అన్నమయ్య, దశరత్, షబ్బీర్, యాకయ్య, మదన్ మోహన్, గణేష్, నరేష్, లక్ష్మినారాయణ,ముఖ్య కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు.

# గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

## -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**చిట్యాల/భూపాలపల్లి, జూలై3(జర్నలిస్ట్ వార్త):** గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయ్యాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శుక్రవారం హైదరాబాదులోని ఎల్.బీ స్టేడియం లో నిర్వహించ తలపెట్టిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే రానున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నాయకులకు సూచించారు. గురువారం చిట్యాల లోని ఎమ్మెల్యే మినీ క్యాంపు కార్యాలయం తో పాటు భూపాలపల్లి లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో వేరువేరుగా నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డిసిసి అధ్యక్షులు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ మోత్కురి ధర్మారావు, టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ ఇతర ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నేడు హైదరాబాదులోని ఎల్.బీ స్టేడియం లో నిర్వహించ తలపెట్టిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, భూపాలపల్లి నియోజకవర్గం నుండి వెయ్యి మందికి తగ్గకుండా రావాలని సూచించారు. ఈ సమ్మేళనానికి మల్లికార్జున ఖర్గే పాటు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ ముఖ్య నేతలు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశాల్లో పలువురు కాంగ్రెస్ నేతలు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# రాజ్యాంగ రద్దుకు ఆర్ఎస్ఎస్ బీజేపీ కుట్రలు

**-బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై పెరిగిన దాడులు**

**-జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు**

**-కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**




**ములుగు/ఏటూరునాగారం, జులై3(జర్నలిస్ట్ వార్త):**భారత రాజ్యాంగంలో సోషలిజం సెక్యులరిజం పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయవసలే వ్యాఖ్యానించడం దేశ ప్రజలందరినీ అవమానించినట్లేనని రాజ్యాంగం రద్దుకు ఆర్ఎస్ఎస్. బిజెపి కుట్రలు చేస్తున్నాయని నేటితరం ఐక్యంగా బిజెపి విధానాలను ప్రతిఘటించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. గురువారం ఏటూరునాగారం ఎస్ఎల్ఎన్ గార్డెన్ లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ములుగు జిల్లా స్థాయి విస్తృత సమావేశం అంబాల మురళి అధ్యక్షతన జరిగింది

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులపై క్రూర దౌర్జన్యాలు, దాడులు పెరిగిపోతున్నాయన్నారు. ఈ అమానవీయ సంఘటనలతో దేశం సిగ్గుతో తలదించుకుంటుందన్నారు.

ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాలో ఇద్దరు దళిత యువకులు ఆవు దూడలను తీసుకెళ్తుండగా గోరక్షక దళాల ముసుగులో ఆర్ఎస్ఎస్ మతోన్మాద గుండాలు అమానవీయ చర్యలకు ఒడిగట్టారని అన్నారు. అరగుండు కొట్టించి బలవంతంగా మురుగునీటిలో ముంచి మోకాళ్లపై ఊరిలో నడిపించడం గడ్డి తినిపించడం వంటి చిత్రహింసల పాలు చేశారని చెప్పారు. గోరక్షక దళాలు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నాయని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నాయని. గోరక్షక దళాలను తక్షణమే నిషేధించాలన్నారు. ఆ దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోరక్షక దళాలు ఆర్ఎస్ఎస్ ప్రోత్బలంతోనే ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నారని అన్నారు. 78 ఏళ్ల స్వాతంత్రం తర్వాత మధ్యయుగాల కాలంనాటి శిక్షలను ఇంకా ఈ దేశం భరించాలా ? అని ప్రశ్నించారు. ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో అట్టడుగు వర్గాల పై జరుగుతున్న ఈ అమానవీయ సంఘటనలను అందరూ ఐక్యంగా ఖండించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కీమ్ క్రింద 19 వేల మంది దళిత విద్యార్థులకు 154. కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని రైతాంగ పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని. వ్యవసాయ కూలీల కు రెండు వందల రోజుల పని దినాలు కల్పిస్తూ రోజుకు 600. రూపాయల కూలి ఇవ్వాలని డిమాండ్ తో పాటు రాజ్యాంగ రక్షణ రిజర్వేషన్ల పరిరక్షణ ప్రభుత్వ సంస్థల పరిరక్షణ కోసం జూలై 9.న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెలు సామాజిక శక్తులు సమైక్యంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ. సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్. జిల్లా అధ్యక్షులు ఎం డి దావుద్. కెవిపిఎస్ జిల్లా నాయకులు అంబాల మురళి. రత్నం ప్రవీణ్. గుగ్గిళ్ల దేవయ్య. వ్యాసం రమేష్. దేవేందర్. మాణిక్యం. నరేష్. యశోద. పసుల కోటయ్య. పెన్నమల్లప్రసాద్. సమ్మయ్య. గోగుమల్లయ్య. యనమల ప్రవీణ్. ప్రదీప్. బొడ్డు మహేష్. తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరానికి ధీటుగా మండల హెడ్ క్వార్టర్ అభివృద్ధి

**-గత 18 నెలల కాలంలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి 1500 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు**

**-కూసుమంచి మండలంలో 5.5 కోట్లతో జూనియర్ కళాశాల నిర్మాణం**

**-ఆర్థిక పరిస్థితి బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు**

**- రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రివర్యులు పొంగులేటి**



**ఖమ్మంబ్యూరో/జులై3(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మంనగరాలకు ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలో మంత్రివర్యులు పొంగులేటి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.ధర్మతండా గ్రామంలో 36 లక్షలతో కూసుమంచి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ధర్మతండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతుల పనులకు, లోక్యాతండా గ్రామంలో ఒక కోటి 26 లక్షలతో లోక్యాతండా నుండి ధర్మతండా వరకు, ఒక కోటి 16 లక్షలతో లోక్యాతండా నుండి అగ్రహారం వరకు చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, కోక్యాతండా గ్రామంలో 2 కోట్ల 90 లక్షలతో కోక్యాతండా నుండి వీర్యాతండా వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గన్యాతండా గ్రామంలో 3 కోట్ల 30 లక్షలతో గన్యా తండా నుండి మోటాపురం వీరన్న స్వామి టెంపుల్ వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కూసుమంచి గ్రామంలో 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులకు, ఖమ్మం - కోదాడ, కూసుమంచి, నేలకొండపల్లి పట్టణ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేయు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.కోక్యా తండాలో నిర్మాణంలో ఉన్న బాణోత్ సురేష్, భూమిక ల ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంత్రి పరిశీలించారు. నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వం నుండి ఉచితంగా ఇసుక అందిస్తున్నట్లు, నిర్మాణం పూర్తి అయిన వాటికి దశల వారిగా ప్రతి సోమవారం విడతలుగా నేరుగా లబ్దిదారుని ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి కూసుమంచి, నేలకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ లలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, జంక్షన్ అభివృద్ధి పనులు కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని, ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను తయారు చేస్తామని అన్నారు.కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అంతర్గత రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కరించామని, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా మంజూరు చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సుమారు ఐదున్నర కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు.గత 18 నెలల కాలంలో ధర్మతండా గ్రామంలో 22 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు పూర్తి చేశామని, 20 లక్షల రూపాయలతో గిరిజన శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు, లోక్యతండా గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి, 4 లక్షల రూపాయలతో త్రాగు నీటి సరఫరా పనులు, కొక్యా తండా లో 14 లక్షలు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, 12.35 లక్షలతో అంగన్వాడీ భవనం, 10 లక్షలు ఖర్చు పెట్టి మంచినీటి సమస్య తీర్చుకున్నామని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత 18 నెలల కాలంలో సుమారు 1400 నుంచి 1500 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసుకున్నామని తెలిపారు. ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడినందున ఇంత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచామని, రైతులకు 21 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రుణ మాఫీ చేశామని అన్నారు.గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయ లను రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకు గ్యాస్ సిలందర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్నదని అన్నారు. అర్హులైన పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తుందన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, శంఖుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ మిషన్ భగీరథ వాణిశ్రీ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, విద్యుత్ శాఖ ఏడిఇ లోక్యా నాయక్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రమేష్ మృతి కారణమైన కాంగ్రెస్ నాయకులను కఠినంగా శిక్షించాలి

**-కాంగ్రెస్ నాయకుల బెదిరింపుతోనే యువకుడు ఆత్మహత్య.**

**- ప్రశ్నించే గొంతుకలను పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య.**

**. ములుగు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి-బడే నాగజ్యోతి**





**ఏటూరునాగారం/జులై3(జర్నలిస్ట్ వార్త):** రమేష్ మృతి కారణమైన కాంగ్రెస్ నాయకులను కఠినంగా శిక్షించాలని ములుగు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి అన్నారు. కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు పాల్పడుతూ తప్పుడు కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న చుక్క రమేష్ మృతదేహాన్ని ములుగు నియోజకవర్గ ఇంచార్జి. మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి గురువారం పరామర్శించడానికి వెళ్తున్న క్రమంలో మార్గం మధ్యలో ఏటూర్ నాగారం పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అనంతరం బడే నాగజ్యోతి. నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో అక్రమాలు వాట్సాప్ వేదికగా ప్రశ్నించినందుకు తనపై తప్పుడు కేసు పెట్టారని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న చుక్కా రమేష్ మనస్థాపనతో చనిపోయాడని సూసైడ్ నోటు రాసి మరి ఆత్మహత్య చేసుకున్నాడని ఆమె అన్నారు. అతని రాసిన సూసైడ్ నోటులో గ్రామంలో ఉన్న కొందరి కాంగ్రెస్ నాయకుల వల్ల నేను చనిపోతున్నా అని రాయడం దురదృష్టకరం న్నారు. వాట్సాప్ గ్రూపులో ఇందిరమ్మ ఇండ్లలో జరుగుతున్న అవకతవకలపై రెండు నెలలుగా ప్రశ్నిస్తున్నాడని ఆమె తెలిపారు. నిన్న వాట్సాప్ గ్రూప్ లో సీతక్క మన గ్రామంలో పేదవాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని అడిగినందుకు కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు గురిచేసి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చి తన ఆత్మహత్యకు కారణమయ్యారని ఆమె అన్నారు. ప్రశ్నించే గొంతుకలను పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య భావిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు గురిచేసిన కూడా పోరాటం ఆపేది లేదని అన్నారు. వారి చావుకు కారణమైన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర

## కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు





**శ్రీనగర్,జులై3(జర్నలిస్ట్ వార్త):** కశ్మీర్ హిమాలయ పర్వతాల్లో మంచులింగం రూపంలో కొలువైన శివుడ్ని భక్తులు దర్శించుకునేందుకు కట్టుదిట్టమైన భద్రత మధ్య అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. యాత్ర మారాల్లో గగనతలంపై నుంచి కూడా పర్యవేక్షణ సాగుతోంది. 38 రోజుల పాటు సాగే ఈ యాత్ర ఆగస్టు 9 నాటికి పూర్తవుతుంది.3880 మీటర్ల ఎత్తులో ఉండే గుహలో ఉన్న ఈ క్షేత్రానికి గురువారం మొదటి బ్యాచ్ భక్తులు బల్తాల్, నున్‌వాన్ శిబిరాల నుంచి బయలుదేరారు.అనంతనాగ్ లోని పహల్గాం లో నున్‌వాల్ శిబిరం నుంచి 48 కిమీ రూటు నుంచి, సెంట్రల్ కశ్మీర్ లోని గండెర్‌బాల్ సోనామార్గ్ ఏరియా14 కిమీ బల్తాల్ రూటు నుంచి గురువారం తెల్లవారు జామున బయలుదేరారు. యాత్రికులు 'భంభం బోలే.. హరహరమహాదేవ్' నినాదాలతో ముందుకు సాగారు. ముందుగా భరించలేని వాతావరణంలో కష్టతరమైన మార్గం ఉన్నా వారి ముఖాల్లో ఆనందం తొంగి చూసింది. యాత్రికులు తమకు కట్టుదిట్టమైన భద్రత, ఇతర సౌకర్యాలు కల్పించడంపై సంతోషం వ్యక్తం చేశారు. యాత్రికులతోపాటు కేంద్ర మంత్రి శోభ కరండ్లజే కూడా బల్తాల్ రూటులో బయలుదేరారు. బుధవారం జమ్ము లోని భగవతి నగర్ శిబిరం నుంచి మొదటి బ్యాచ్ 5892 మంది యాత్రికులు బయలుదేరారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. యాత్రికులు మధ్యాహ్నం కశ్మీర్ లోయకు చేరుకోగానే అధికారవర్గాలు, స్థానికులనుంచి వారికి ఘనమైన స్వాగతం లభించింది. గత ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడిలో 22 మంది తుపాకీ కాల్పులకు బలైపోయిన దుర్ఘటన దృష్టా భక్తులకు ఎలాంటి భయాందోళనలు లేకుండా ఉండేందుకు గట్టిభద్రతా ఏర్పాట్లు జరిగాయి. పోలీస్, పారామిలిటరీ విభాగాల నుంచి వేలాది మంది భద్రత సిబ్బందిని నియమించారు.

---------------

# వేధింపులు తాళలేక భయబ్రాంతులకు గురై యువకుడి ఆత్మహత్య






**ఏటూరునాగారం/జులై3(జర్నలిస్ట్ వార్త):** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన చుక్క రమేష్ తల్లిదండ్రులు లేకపోవడంతో అమ్మమ్మ దగ్గర ఉంటున్నాడు అతడికి ఒక చెల్లి ఉంది ఆమె వివాహితురాలు కావడంతో అప్పుడప్పుడు అమ్మమ్మ తన చెల్లి వద్దకు వెళ్లి వస్తూ ఉండేది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గత కొన్ని రోజుల క్రితం ఇందిరమ్మ ఇళ్ల జాబితాను విడుదల చేయగా జాబితాలో అన్ని విధాలుగా అర్హతలు ఉన్న తన పేరు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో లేకపోవడంతో మనస్థాపానికి గురి అయినాడు అన్ని విధాలుగా అర్హతలు ఉన్న తన పేరు లేక ఇబ్బంది పడేవాడు కానీ గ్రామంలో ఎలాంటి అర్హతలు లేకున్నా అనర్హులు లకుకూడా ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో వాళ్ళ పేర్లు ఉండేసరికి ఎంతో తీవ్ర మనోవేదనకు గురి అయినాడు గత కొద్ది రోజులుగా బాధపడుతూ ఉండేవాడు ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ఇందిరమ్మ ఇల్లు జాబితాలో తన పేరు లేక పోవడంతో ఎంతో మనోవేదనకు గురి అయిన రమేష్ సామాజిక వేదికలో తన యొక్క బాధను ఆవేదనను పంచుకోగా ఇట్టి యొక్క సమాచారాన్ని గ్రామానికి చెందిన కొద్దిమంది కక్ష పెంచుకొని సామాజిక మాధ్యమంలో ఎలా పోస్ట్ పెడతావని గత రాత్రి రమేష్ నివాసానికి తన అమ్మమ్మ ఇంట్లో లేని సమయంలో కొద్దిమంది రమేష్ నివాసానికి వెళ్లి బెదిరించి భయబ్రాంతులకు గురి చేశారు. అంతేకాకుండా అతనిని అనేక రకాలుగా మానసిక శోభకు గురి చేశారు ఈ నేపథ్యంలో ఏమి జరుగుతుందో అని తెలియక తీవ్ర మనస్థాపానికి గురి అయిన రమేష్ ఎవరికి చెప్పాలో తెలియక భయబ్రాంతులకు గురి అయి, ఆత్మస్థైర్యం కోల్పోయి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందాడు.

# బెడిసికొట్టిన పసికందు అమ్మకం వ్యవహారం

## డబ్బుల దగ్గర తేడా రావడంతో పోలీసులకు తల్లి ఫిర్యాదు

**నిజామాబాద్,జులై3(జర్నలిస్ట్ వార్త):** నవ మాసాలు మోసి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన ఓ తల్లి ఆ పసి కందును అమ్మకానికి పెట్టింది. పురిటి నొప్పుల బాధ తగ్గక ముందే ఆ పసి కందును తన పొత్తిళ్లు దూరం చేసింది. కానీ బేరం బెడిసి కొట్టడంతో కన్న తల్లి ఎదురు తిరిగింది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సాక్షిగా సాగిన పసికందు అమ్మకం గుట్టును రట్టు చేసింది. తల్లి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు కొద్ది గంటల వ్యవధిలో కథకు సుఖాంతం ఇచ్చారు. మొత్తం ఈ వ్యవహారంలో ప్రియుడు కీలక పాత్ర పోషించినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిజామాబాద్ నగరంలోని నాగారం మూడువందల క్వార్టర్స్‌లో ఉండే ఓ మహిళ డెలివరీ కోసం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేరింది. మూడు రోజుల క్రితం పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంటికి వెళ్లడానికి కొద్ది గంటల ముందే నవ మాసాలు మోసిన తల్లి ప్రియుడి ఒత్తిడితో కర్కషంగా మారింది. ఆ పసికందును అమ్మడానికి సిద్ధమైంది. ఓ ముఠాతో రెండు లక్షల రూపాయలకు విక్రయించడానికి ఒప్పందం చేసుకుంది. ఆమె ప్రియుడు నజీర్ మధ్యవర్తిత్వతం వహించాడు. పూలాంగ్‌కు చెందిన భార్యభర్తలు పసికందును కొనుగోలు చేశారు. అయితే రెండు లక్షలు ఇస్తామని నమ్మబలికిన ముఠా లక్ష రూపాయలు ఇచ్చి చేతులేత్తేసింది. దీంతో ఆ తల్లి ఎదురు తిరిగి జనరల్ ఆస్పత్రిలో సాగిన పసికందు అమ్మకం గుట్టును రట్టు చేసింది. నేరుగా సమీపంలోని ఒకటవ టౌన్ పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. జరిగిన తతంగాన్ని చెప్పి తన బిడ్డను తిరిగి ఇప్పించాల్సిందిగా కన్నీరుమున్నీరుగా విలపించింది. దీంతో హుటాహుటిన దిగిన పోలీసులు హైమదీబజార్‌కు చెందిన ముఠాతో పాటు పసికందును కొనుగోలు చేసిన వారిని సైతం అదుపులోకి తీసుకుంది. కొద్ది గంటలోపే కన్న తల్లి ఒడికి చేర్చారు.